నేటి దినపత్రిక
18వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,16 మార్చి 2025
8 పేజీలు

## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన విప్ నాయకర్



**తణుకు,నర్సాపురం,మేజర్‌న్యూస్:**నియోజకవర్గంలో వివిధకార్యక్రమాల నిమిత్తం పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తణుకు నియోజక వర్గం హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్ నర్సాపురంశాసనసభ్యులు బొమ్మిడినాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

**కేంద్రమంత్రి వర్మకు ఎమ్మెల్యేలు నాయకర్, బొలిశెట్టిపరామర్శ..**



అనంతరం ఇటీవల ఢిల్లీలో ప్రమాదానికి గురైన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మని భీమవరంలోని ఆయన స్వగృహంలో పరామర్శించివారి ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లి గూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ పార్కులో చెత్త ఊడ్చిన సీఎం చంద్రబాబు

**తణుకు,మేజర్‌న్యూస్ :**తణుకులో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్క్‌లో చెత్త ఊడ్చిన ముఖ్యమంత్రి అంతకు ముందు తణుకు వచ్చిన సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

### స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో
# భాగస్వాములు కావాలి

- ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై చైతన్యం,అవగాహన కార్యక్రమాలు
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, పరదాలు కట్టుకుని తిరిగారు
- కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో వేగంగా రాష్ట్రం అభివృద్ధి
- అక్టోబర్ 2వ తేదీ నుండి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు
- స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు







**తణుకు,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు నిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో శనివారం"స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో పారిశుధ్యం, పర్యావరణ హితానికి కృషిచేసిన పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద కార్యకర్తలను సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభికులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ. ఇళ్లతోపాటు మనచుట్టూ ఉన్న పరిసరాలు,



స్కూళ్లు, కాలేజీలు,ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు,ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై

- తరువాయి 2లో..



## 41 ఏళ్ళు ఎమ్మెల్యే .. 14 ఏళ్ళకు పైగా సిఎం.. ప్రతిపక్ష నేతగా 10 ఏళ్లు

**తణుకు,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆశీస్సులతో 47 ఏళ్ళ క్రితం ఇదే రోజు,ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారంచేశానుఅని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 41ఏళ్ళుఎమ్మెల్యేగా ఉన్నాను. 9ఏళ్ళు సమైక్యాంధ్ర సిఎంగా,మొత్తంగా 14 ఏళ్ళకు పైగా సిఎంగా ఉన్నా. పదేళ్ళు ప్రతిపక్ష నేతగా చేశాను. ప్రజలు నాకు ఇచ్చిన గౌరవం ఇది. నాచివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, తెలుగువారికి న్యాయంచేయాలనే ఏకైక సంకల్పం నాది అని చంద్రబాబు పేర్కొన్నారు.

## 'నాయుడు బాగున్నావా'
### సిఎం చంద్రబాబు ఆప్యాయ పలకరింపు



**తణుకు,నరసాపురం, మేజర్‌న్యూస్ :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నరసాపురం సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజారామ్మోహన్ నాయుడు ను ఆప్యాయంగా పలకరించారు. శనివారం తణుకు పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చంద్ర బాబును కలిసేందుకు నాయుడు వెళ్లారు. ఈసందర్భంగా నాయుడుని చూసిన చంద్రబాబు నాయుడు బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు. బాగానే చేస్తున్నావ్,మరింతచురుకైనా పాత్ర పోషించాలని నాయుడుకు సూచించారు. అనంతరం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### 9 నెలల పాలనలో
# నిత్యం అభివృద్ధి

- రూ.2.80 కోట్లతో ఉల్లంపర్రులో అభివృద్ధి పనులు
- ప్రోక్లైన్ నడిపి మట్టి పూడిక పనులు ప్రారంభించిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తొమిదినెలల పాలనలో నిత్యంఅభివృద్ధి పనులు పెద్ద ఎత్తున నడుస్తున్నాయని రాష్ట్రజల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లు మండలం ఉల్లం పర్రు గ్రామంలో రూ.8.34 లక్షలతో కొంతేరు ఛానల్ పై మట్టి పూడిక తొలగింపు పనులను ప్రారంభించారు. మంత్రి రామా నాయుడు పూజ జరిపి ప్రోక్లైన్‌ను స్వయంగా నడిపి పంట కాలువలో మట్టి పూడికతొలగింపు పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

- తరువాయి 2లో..



## వైసిపి అధికార ప్రతినిధిగా బులి మస్తాన్

**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**సీనియర్ వైసీపీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సంఘ సేవకులు షేక్ బులి మస్తాన్ వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు.

ఈ మేరకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి ఆదేశాలు వచ్చాయి. బులి మస్తాన్ నియామకం పట్ల పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారులు, ప్రముఖులు హర్షం తెరుపారు.

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలి

**మొదటిపేజి తరువాయి**

ఉందన్నారు. ప్రజారోగ్యానికి చేటుచేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధం చేసి 6 నెలల్లో మార్పు తీసుకువస్తామన్నారు. కొంతమంది వినూత్నంగా సింగిల్ యూజ్ టీ కప్పుల స్థానంలో రాగి పిండితో తయారుచేసే టీ కప్పులు తయారు చేస్తూ వినియోగిస్తున్నారని,టీ తాగిన తరువాత ఆ కప్పును తినొచ్చని, అది పౌష్టికాహారంగా కూడా ఉంటుందన్నారు. ప్లాస్టిక్ ప్లేటుల స్థానంలో అరటి తో ప్లేట్లు తయారీ వంటి వినూత్న ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2వ తేదీ నుండి రాష్ట్రంలోని జిల్లాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**– స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి**

– గత పాలకుడు ఐదేళ్లలో డ్రైనేజీలలో కనీసం మట్టి కూడా తీయలేదని,85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారని,. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మున్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. మా అత్తయ్య క్యాన్సర్‌తో చనిపోయారని,ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. .క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణ్ణి సలహాదారుగా నియమించామని సీఎం చెప్పారు.

**– తణుకులో పలు అభివృద్ధి కార్యక్రమాలు –**

తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ డైనమిక్ లీడర్. తణుకులో పలు అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడిగారు. తప్పకుండా మంజూరు చేస్తానని సీఎం చెప్పారు. ఇక తణుకు అనగానే ప్రముఖ పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌ని మనం గుర్తుచేసుకోవాలని,ఆయన తణుకు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు చేశారన్నారు. తణుకు పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 50 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. జి అండ్ వి కెనాల్ బండ్ ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రభుత్వ విప్ లు బొల్లినేని శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం,శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి రామాంజనేయులు,పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, మౌలిక సదుపాయాల, పెట్టుబడుల శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సురేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి సూర్యకుమారి,జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు,రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి,శాసన మండలి మాజీ సభ్యులు అంగర రామ్మోహన్,మాజీ శాసన సభ్యులు ముళ్ళపూడి వెంకట కృష్ణారావు,బిజెపి జిల్లా అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, తదితరులు వున్నారు.

# బహుజన రాజ్యాధికారం సాధించిన నాడే కన్షీరామ్‌కి నిజమైన నివాళి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కన్షీరామ్ 91 వ జయంతి సందర్భంగా శనివారం ఏలూరు కొత్త రోడ్లో గల నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో కన్షీరామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా సీనియర్ బహుజన నాయకులు నేతల రమేష్ బాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశ యాలు సాధించిన ఘనత ఈ దేశంలో ఒక్క కాన్షీరామ్ కు మాత్రమే దక్కుతుంది అని ఆధిపత్య కులాల పార్టీలతో సంబంధం లేకుండా బహుజనులు స్వతంత్రంగా రాజ్యాధికారం సాధించగ ్లరని నిరూపించి చూపి దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి బెహన్జి కుమారి మాయావతి ని నాలుగు సార్లు ముఖ్యమంత్రి ని చేసిన ఘనుడు కన్షీరామ్ యస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలంతా ఏకమై స్వతంత్రంగా రాజ్యాధికారం సాధించ ్కన్న రోజునే ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించిన వారం అవుతామని పేర్కొంటూ ప్రతీ ఒక్కరూ ఆదిశగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి నాగేంద్ర కుమార్, దాసి వెంకటేశ్వర్లు మేడిశెట్టి గిరిబాబు, కొత్తల పూర్ణ మల్లికార్జున్, కర్రే అంబేద్కర్, పీతల కెనడి, కండవల్లి స్వామిదాసు, చిన్నం చంటిబాబు,కంచర్ల విజయ్ శేఖర్,పెదగర్ల రమేష్,పుట్టి వెంకన్న, గ్జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

# 9 నెలల పాలనలో నిత్యం అభివృద్ధి

**మొదటిపేజి తరువాయి**

ఆయన మాట్లాడుతూ టిడిపికి కంచుకోటగా ఉన్న ఈ గ్రామంలో మొత్తంగా రూ. 2.80 కోట్ల చేపట్టే అభివృద్ధి పనులను వివరించారు. గత జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని రైతులను గాలికి వదిలేసిందన్నారు. కొందరు మహిళలు గత ప్రభుత్వంలో మా గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కల తిప్పలో నిరుపయోగంగా ఉండే ఇళ్ల స్థలాలు ఇచ్చారని, తమ గ్రామంలోనే మాకు ఇప్పించాలని మంత్రి రామానాయుడు ను కోరగా పనికిరాని స్థలాలు ఎందుకు తీసుకున్నారు అని, ఆనాడే వద్దంటే మన ప్రభుత్వంలో ఇచ్చే వాళ్ళమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ఈ నారాయణరావు, ఏఈ శ్రీనివాస్, పాలకొల్లు డిస్టిబూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్సరాంబద్ర రాజు,సాగునీటి సంఘాల అధ్యక్షులు తానికి కృష్ణ, మాత రత్నరాజు,ఇంటి శ్రీరాముడు, దేవరపు దొరబాబు,పాసర్ల వెంకటరమణ, పాసర్ల సింహాచలం, రావాడ వెంకటేశ్వరరావు, పితాని దుర్గారావు వీళ్లంతా వచ్చా,గడ్డం మధు, రంది రమణ, మడ్డు వాసు, చొక్కాకుల శ్రీనివాసరావు, పాసర్ల శ్రీనివాస్, కచ్చేటి సురేంద్ర, కాటంరెడ్డి వీరబాబు, కోడి విజయభాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,పెనుమచ్చ సత్యనారాయణ రాజు,పాముల రజిని కుమార్, కడలి గోపి, దొడ్డ శ్రీనివాసరావు, పొత్తూరి విజయ్ కుమార్ రాజు, చల్ల బోయిన సహదేవుడు,కౌరు మురళి, అందే కోటి వీరభద్రం, రాయి ప్రసాద్, నెక్కంటి ఆదినారాయణ ,కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై మహిళలు అవగాహన కలిగి ఉండాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అభయ రక్షక దళం మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమాల్లో భాగంగా, శక్తి యాప్ ఉపయోగాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఆత్మరక్షణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.

శక్తి యాప్ ఉపయోగాలు: ఆపదలో ఉన్న మహిళలు ఒక్క క్షణంలో సహాయం పొందగలరు. పోలీసులు తక్షణం స్పందించేలా రూపొందించబడిన అత్యవసర భద్రతా యాప్.ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కితే కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందుతుంది.ఆన్‌లైన్‌లో వేధింపులు, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించవచ్చు. మహిళా భద్రత కోసం టోల్ ఫ్రీ నెంబర్లు:112 – అత్యవసర సేవలు1930 సైబర్ నేరాల నివారణ1098 – బాల్య వివాహాల నివారణ ఏలూరు జిల్లా వాట్సాప్ నెంబర్: 9550351100భద్రతా చైతన్యం పెంపొందించడానికి తీసుకుంటున్న చర్యలు: మహిళల రక్షణ కోసం అభయ పెట్రోలింగ్,అవగాహన శిబిరాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా మోసాలపై దృశ్య రూపక ప్రదర్శనలు బీసీ వెల్ఫేర్ హాస్టల్స్,పోలీస్ స్టేషన్లు,స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు మహిళలు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయడం,దాని వినియోగం తెలుసుకోవడం ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో మహిళా భద్రత పెంపొందించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ప్రముఖుల పరామర్శలు





భీమవరం, మేజర్ న్యూస్ : కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, ప్రభుత్వ విప్ లు తాడేపల్లిగూడెం, నరసాపురం ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు, జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవింద రావు, ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం, టీడీపీ జోనల్ ఇంచార్జ్ మందలపు రవి పరామర్శించారు.

శనివారం మధ్యాహ్నం నరసయ్య అగ్రహారంలోని కేంద్ర మంత్రి వర్మ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కారు ప్రమాదం జరిగిన తీరును శ్రీనివాస వర్మ వారికి వివరించారు. వైద్యులు సూచించిన విధంగా శ్రీనివాస వర్మ విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కేంద్ర మంత్రిని పరామర్శించిన వారిలో డి.ఎస్.పి జయ సూర్య, సి.ఐ లు పి. జగదీశ్వరరావు, ఎం. నాగరాజు, బి. శ్రీనివాస రావు, మాజి డీసీసీబీ చైర్మన్ ఆకుల బాబు, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు సాగి ప్రసాదరాజు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, చేపల రాము తదితరులు ఉన్నారు.

# బిసిల స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 22 చివరి తేదీ**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వెనుకబడిన తరగతుల కోసం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. 2024-25 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు బిసిఎస్ బిసి-ఎ, బిసి-బి, బిసి-ఐ అండ్ బిసి-ఇ (బిసి-ఎ, బిసి-బి,బిసి-1 అండ్ బిసి-ఇ) వర్గాల వారికి స్వయం ఉపాధి,జనరిక్ ఫార్మసీ (బి- ఫార్మసీ/డి- ఫార్మసీ చదువుకున్న నిరుద్యో యువతీయువకులకు),మేదర/ కుమ్మరి శాలివాహన వాహన వారికి వృత్తి పరముగా బుట్టల అల్లకము/కుండల తయారు చేసుకుంటున్న వారి నిమిత్తము పథకముల క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడీ తో ఆర్థిక సహాయము మంజూరు చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థికముగా వెనుకబడిన తరగతులు ఇడబ్ల్యూఎస్ వర్గాల వారు అనగా ఆర్యవైశ్య, రెడ్డి,కమ్మ, బ్రాహ్మిణ్ , ఇబిసి సామాజిక వర్గముల వారికి జిల్లా బిసి కార్పొరేషన్ ద్వారా వివిధ పథకములు అనగా స్వయం ఉపాధి ,జనరిక్ ఫార్మశి (బి-ఫార్మిశి/ది-ఫార్మశీ చదువుకున్న నిరుద్యోగ యువతీయువకులకు) పథకముల క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను,ప్రభుత్వ సబ్సిడి తో ఆర్థిక సహాయము మంజూరు చేయబడతాయన్నారు. కాపు సామాజిక వర్గము వారికి అనగా కాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గముల వారికి స్వయం ఉపాధి మరియు గ్రూపు ఎంఎస్ఎంఇ క్రింద లక్ష్యముల మేరకు బ్యాంకులోను, ప్రభుత్వ సబ్బిడితో ఆర్థిక సహాయము మంజూరు చేయబడతాయన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) అభ్యర్థులు https://apobmms.apcfss.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 10 నుండి 22 వరకు అవకాశము కల్పించబడిందన్నారు. పై అర్హతలున్న లబ్దిదారులు నేరుగా వారి వారి రైస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ఫొటో, మెబైల్, ఫోనుతో మీ సేవా/గ్రామ సచివాలయము ద్వారా తీసుకోబడిన కుల ధృవపత్రము, విద్యార్హతలు, పథకము మంజూరుకు కావలసిన అనుభవం వగైరా సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటరు/ మీ సేవా గ్రామ సచివాలయములో https://apobmms.apcfss.in ద్వారా ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 14 శాతం రుసుముతో అక్రమ లే అవుట్లు క్రమ బద్దీకరణ

**- ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర ,మేజర్ న్యూస్ :** పలు గ్రామాల్లో వేసిన అనాదరైజడ్ లే అవుట్లను ఆయా పంచాయతీలు 14 శాతం రుసుము చెల్లించి, వెంటనే క్రమబద్ధీకారణ చేసుకోవాలని,ఇందుకు ప్రభుత్వం అంగీకరించిందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం పెనుమంట్ర మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కై ప్రభుత్వాన్ని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. గతంలో శాంక్షన్ అయిన గృహాలు వెంటనే నిర్మించుకుంటే, బీసీ,ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులుకు అదనంగా 50 వేలు ఆర్థిక ప్రయోజనం ప్రభుత్వం కలిగిస్తుందని పితాని పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచి నీటి, సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, విద్యుత్ సమస్యలులో వోల్టేజీలను నివారించాలని ఆయన కోరారు. జడ్.పీ.టీ.సి.కర్రి గౌరీ సుభాషిణి పలు మండలంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టిలో పెట్టారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు ఈ.అనిత,వి.కిరణ్, తహసీల్దార్ వై. రవికుమార్, ఎంపీడీఓ పి. సామ్యూల్, వ్యవసాయశాఖ అధికారి ఏ. జ్యోషిలా, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పరిసరాల్లో శుభ్రత పాటించడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నెగ్గిపూడి గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి అన్నారు శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా స్వచ్ కార్యక్రమాలు నిర్వహించారు.

రోడ్లు, వీధులు శుభ్రం చేశారు. డ్రైనులు బాగుచేశారు. సెంటర్ లో ఉన్న షాపులు అన్నటికి ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించి,నోటీసులను గ్రామ గ్రేడ్ 1 కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు అందించారు. ప్లాస్టిక్ వాడకం ఆపడం ద్వారా భూమి తాపాన్ని తగ్గించి, మానవుల, జంతు, వృక్ష, పక్షి జీవరాసుల మనుగడ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అల్లం బాల సాయి రెడ్డి, వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణ - జ్యూట్,క్లాత్ బ్యాగుల వినియోగపై అవగాహన






**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య, (చంటి),నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని,ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు,మునిసిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్, పలువురు కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా రూపొందిద్దామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య (చంటి),నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఈ నెల అంశమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తాం- ప్లాస్టిక్ వస్తువులను నివారిస్తూ పునర్వినియోగ వస్తువుల ప్రోత్సహానికి సంబంధించి అంశంపై దుకాణాలకు వెళ్లి దుకాణాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. జ్యూట్,క్లాత్ బ్యాగులను వినియోగపై అవగాహన కల్పించారు. నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేటలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంతసమయం కేటాయిస్తామని స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి డి ఆర్ ఓ వి.విశ్వేశ్వరరావు ,పలువురు జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణం ప్రహరీ గోడలకు సున్నం వేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం




**చింతలపూడి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతినెల 3మూడవ శనివారం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం చింతలపూడిలో జరిగింది. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని అన్ని గ్రామాల్లో, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోండ్రు దేవా,గుమ్మిశెట్టి భారతి సూచించారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో సూపరిండెంట్ డాక్టర్ ఏ.నారాయణరావు, ఆర్ఎంఓ డాక్టర్ జి.దీప్తి ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రం చేసి పారిశుధ్య కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తలు,హ్యాండ్ వాష్ టెక్నిక్‌లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రసూల్,డాక్టర్ అజయ్,డాక్టర్ దివ్య,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**: ఎమ్మెల్యే రోషన్ కుమార్**





**చింతలపూడి,మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ పరిశుద్ధ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్ హితవు పలికారు ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని రోషన్ కుమార్ సూచించారు.

# స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కాలేజీలో ఉచిత పాలిసెట్ శిక్షణ



నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని సీతారామపురములో గల స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రియల్ 2వ తేదీ నుండి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ, కోశాధికారి కె.వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.కిరణ్మయి తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను వారు విడుదలచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి సంవత్సరం ఈ శిక్షణకు సుమారుగా 500 మందిపదవ తరగతి విద్యార్థులు శిక్షణకు హాజరవుతున్నారని, వీరికి ఉచిత మెటీరియల్‌తోపాటు,ఉచిత ట్రాన్స్ పోర్టు కూడా ఇస్తున్నామన్నారు. వీరికి ప్రతి రోజూ పరీక్షలు నిర్వహిస్తామని పాలిసెట్ -25 పరీక్ష నందు నిర్వహించే ఓఎంఆర్ నమూనా పరీక్ష కూడా నిర్వహిస్తామన్నారు. ఆశక్తి గల విద్యార్థులకు పాలిసెట్ కు ఆన్ లైన్ దరఖాస్తు చేయడం దగ్గర నుండి కౌన్సిలింగ్ వరకు కూడా గైడ్ చేస్తామని, పాలిసెట్ పరీక్ష గత రెండు సంవత్సరముల నుండి స్వర్ణాంధ్ర పాలిటెక్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్నా మన్నారు. స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్‌లో డిఏఐయం, డీసీఎంఈ, డిఈసిఈ, డిఈఈ, డిఎంఈ విభాగాలలో మొత్తం 429 సీట్లు అందుబాటులో గలవని పాలిసెట్ టెస్ట్ ద్వారా సీటు వస్తే 3 సంవత్సరములు కూడా ఉచిత విద్యా అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వారి ప్రగతి స్కాలర్ షిప్ ద్వారా సంవత్సరమునకు రూ.50,000/-లు మెరిట్‌బేసిస్ మీద లభిస్తుంద న్నారు. ప్రతి విద్యార్థికి ఆఖరి సంవత్సరములో ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌లో నెలకు సుమారు 15,000/-లు నుండి 18,000/-లు వరకూ స్టైపెండ్ తో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుత సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -2025నకు సంబంధించిన దరఖాస్తు నమోదు ప్రక్రియ ఈ నెల 12వ తేదీన ప్రారంభమైందని, ఈ నమోదు ప్రక్రియ ఏప్రిల్ 15వ తారీఖు వరకు ఆన్లైన్ మోడ్‌లో కొనసాగుతుందని, ఈ ప్రవేశపరీక్షకు సంబంధించిన శిక్షణ, టెస్టులు, ఉచితంగా కాలేజ్ బస్సు సౌకర్యం ఏప్రిల్ 02 నుండి ఏప్రిల్ 29 వరకు తమ కళాశాల యందు నిర్వహిస్తామ న్నారు. స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్‌లో చదువుకున్న విద్యార్థులకు డిప్లొమో తరువాత ఉద్యోగ అవకాశములు కొరకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని,పదవ తరగతి పరీక్షకు వెళ్ళే వారందరూ కూడా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని 18 సంవత్సరములకే ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు. ఈసమావేశములోప్రిన్సిపాల్ డా.యస్. సురేష్ కుమార్, ఉప ప్రిన్సిపాల్ డా.ఏ.గోపిచంద్, డా.పి.పందిరీనాథ్, సి.ఎస్.ఈ. హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ డా.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం : జిల్లా కలెక్టర్ నాగరాణి






## – ఆటో నగర్ మంజూరు చేయాలి : ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తణుకులో శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో పాల్గొన్న 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంను నిషేధించామన్నారు. కలెక్టరేట్లో త్రాగునీరు,టీ అల్పాహారాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా స్టీల్ గ్లాసులు, పాత్రలు వినియోగిస్తున్నామన్నారు. కంపోస్ట్ యార్డుల ద్వారా చెత్త నుండి సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ విద్యుత్ వినియోగానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. భీమవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటైన పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ,భీమవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రిని కోరారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఆశాజ్యోతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్దే మంత్రంగా పనిచేస్తున్నారన్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని గత విధ్వంస పాలనను ప్రజలు తిరస్కరించి తమ ప్రభుత్వానికి అఖండ విజయాన్ని అందించారన్నారు. గత ప్రభుత్వ పాలనలో తణుకు డ్రైనేజీలో కనీసం సిల్ట్ కూడా తొలగించలేదని, తణుకులో నివసించే పేదప్రజలకు ఎంతో దూరంలోఉన్న కాపవరంలో ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. వారికి తణుకు పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ, టిడ్కో బాధితులను న్యాయం చేయాలని కోరారు. తణుకు పట్టణానికి ఆటో నగర్ మంజూరు చేయాలనీ, త్రాగునీటి సమస్య లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటుచేయాలని, మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్లు నిర్మించాలని,జి. అండ్ వి కెనాల్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ, ప్రధాన రహదారులు నిర్మించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ వాడకం నిర్మూలిద్దాం -పర్యావరణాన్ని కాపాడుదాం



కైకలూరు మేజర్ న్యూస్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఈరోజు కైకలూరు రెవెన్యూ, మరియు పంచాయతీ పారిశుధ్య కార్మికులతో ప్లాస్టిక్ వాడకంపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ ఎండి ఇబ్రహీం మాట్లాడుతూ..పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యతని ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిస్తే పర్యావరణం బాగుపడుతుందని. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు , గ్లాసులు, విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు అనారోగ్యాల పాలు పడుతున్నారని, అదేవిధంగా మూగ జీవాలు కూడా మృత్యువాత పడుతున్నాయని ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత అన్నారు. ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ మేరీ నవరత్న కుమారి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది వ్యక్తిగత ఆరోగ్యానికి సమాజ ఆరోగ్యానికి ఎంతో కీలకం అలాగే పరిశు భ్రత పాటించటం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వాడకంపై జరిగేనష్టాలను ప్రజలకు తెలియజేస్తూ అనంతరం రహదారి వెంబడి ఉన్న చెత్తను సర్పంచ్ స్వయంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.ఆనంద్ భూషణం, ఏపీవో చరణ్, ఎండిబాబు,రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం



మండవల్లి, మేజర్ న్యూస్: కైకలూరు వాస్తవ్యులు మండా రాఘవులు మండవల్లి మండలం లోకుముడి గ్రామం లో ఉన్న ఏలూరు రోడ్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు.

## మండవల్లిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



మండవల్లి, మేజర్ న్యూస్: మండవల్లిలో శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ నిర్వహిం చారు. కైకలూరు సిఐ వి. రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చే శారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నిర్మూలి ంచి ప్రకృతిని కాపాడాలి అని తద్వారా క్లీన్ ఆంధ్ర మరి గ్రీన్ ఆంధ్రగా మార్చవచ్చు అన్నారు. అలాగే మన ఊరిని పరిశుభ్రం చేసుకుని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి అన్నారు. తదుపరి కళాశాల విద్యార్థులు, సిబ్బంది కళాశాల గ్రౌండ్ ప్రక్కన ఉన్న వివిధప్లాస్టిక్ మరి చెత్త నివారణ చర్య గురించి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రక్కన ఉన్న నివాసవాసులకు కాలేజీ గ్రౌండ్లోని ఎలాంటి ప్లాస్టిక్, వ్యర్థపదాలు వేయకూడదని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బేత పూడి రవితేజ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి




కైకలూరు, మేజర్ న్యూస్, స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ వై. శ్రీలత అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించా రు. ప్రిన్సిపాల్ శ్రీలత తమ ఉపన్యాసంలో లాభ పేక్ష కలిగిన వ్యాపారస్తుల నుంచి తమను తాము రక్షించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది మేడిశెట్టి పాములు మాట్లాడుతూ వినియోగదా రులలో బిల్లు ఆవశ్యకతను తెలియజేస్తూ వినియోగదారులు సరుకులు కొనేటప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగపు ఇంచార్జ్ నున్న శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వినియోగదారుల హక్కుల చట్టం 1986 వినియోగదారుల హక్కుల చట్టం 20 19 మధ్య గల తేడాను వివరించారు. ఇంకా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉదయ ప్రకాష్, జల బాబు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి శ్రీనివాసరావు, వేదాంతం,పి. రవికు మార్, జ్ఞాన ప్రసూనాంబ, గోపి, బి. బాలసుబ్రమణ్యం, రేణుకా దేవి, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



మండవల్లి, మేజర్ న్యూస్: మండవల్లి మండలం చింతపాడు గ్రామంలోని హై స్కూల్ 10వ తరగతి విద్యార్థు లకు పరీక్షలు నిమిత్తం విద్యార్థులకు హాల్ టికెట్లు ఫ్యాడ్లు పంపిణీ చేసి పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఉత్తీర్ణత శాతం పెంచి స్కూల్ కి, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. పదో తరగతిలో ఉత్తీర్ణ సాధించడానికి అవసరమైన సలహాలు సూచనలు ఉపాధ్యాయులు, నాయకులు అందించారు.

# జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

- చలివేంద్రాల ఏర్పాటుకు సంసిద్ధం కావాలి
- పదోతరగతి పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి

విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు వడగాల్పులకు గురికాకుండా చూడాలి



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శనివారం త్రాగునీరు, వడగాల్పులు, పదోతరగతి పరీక్షలు నిర్వహణ, పి-4 సర్వే తదితర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు తదితరులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేసవిలో వడగాల్పులు, ఎండలు ఎక్కువగా ఉంటాయని విపత్తుల శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నీటిఎద్దటి లేకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. కలెక్టరేట్‌లో త్రాగునీటిని పరిక్షింపచేయాలని చలివేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే మూడు నెలలు ఎంతో కీలకమని, ముందే త్రాగునీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, ఈవోపిఆర్డీలు తమ పరిధిలో ఉన్న త్రాగునీటి వనరులపై పూర్తి సమాచారం కలిగివుండాలన్నారు. త్రాగునీటి సరఫరాలపై ఎక్కడా ప్రతికూల వార్తలు రాకూడదని స్పష్టం చేశారు. వడగాల్పులను దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ పిల్లలకు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ వెంకటలక్ష్మమ్మను కలెక్టర్ ఆదేశించారు. ఎండలో పిల్లలు ఉండకుండా ఆయా తరగతి గదుల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడగాల్పులు, ఎండతీవ్రత దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేయడంతోపాటు వడగాల్పులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రజలు చేయదగినవి, చేయకూడనివి అంశాల వారీగా క్షేత్రస్థాయిలో అవగాహన పరచాలన్నారు. ముఖ్యంగా ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కార్మికులకు త్రాగునీరు, నీడను కల్పించే చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి సుబ్బారావును కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్లు, తదితర నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులకు సచివాలయ సిబ్బంది, సర్వే విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించాలన్నారు. పర్యాటక ప్రాంతాలైన దేవాలయాలు, తదితరరాల వద్ద త్రాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక శాఖ అధికారులు కూడా ఆయా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వడగాల్పులకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత యాజమాన్యాలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం పి-4 సర్వేపై కలెక్టర్ సమీక్షిస్తూ సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహించే పదోతరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. పేపరు లీకేజీలు వంటివి జరుగకుండా పటిష్ట భద్రతా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా వంటి ప్రచార మాధ్యమాల్లో వదంతులు వ్యాపించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో సెక్షన్-163 అమలు చేయడంతోపాటు పరీక్షల సమయంలో జీరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్లు మూసివేసి ఉంచాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆర్ టి సి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆ సమయాలను , ప్రాంతాలను పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్ టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్‌ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మరి ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆశాఖ ఎస్ఇ సాల్మన్ రాజును కలెక్టర్ ఆదేశించారు.

## పారిశుధ్య కార్మికులు,స్వచ్ఛంద కార్యకర్తలను సన్మానించి సీఎం





**తణుకు,మేజర్‌న్యూస్:** 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పారిశుధ్యం, పర్యావరణహితానికి కృషిచేసిన పారిశుధ్య కార్మికులు,స్వచ్ఛంద కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్మానించారు. పారిశుధ్యం నిర్వహణ, ప్రజలకు అవగాహన తదితర కార్యక్రమాలపై కృషిచేసిన కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరిగపూడి గ్రామానికి చెందిన పాతంశెట్టి సూర్యచంద్ర, సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ పంచాయతికి చెందిన స్వచ్ఛంద కార్యకర్త చెంబేటి బొల్లయ్య, కృష్ణా జిల్లా నాగాయలంకకు చెందిన నలుకుర్తి దివ్య, పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న తూర్పు గోదావరి జిల్లా తొర్రేడుకు చెందిన గారపాటి వనజ,అంగన్వాడీ వర్కర్‌గా పనిచేస్తూ మహిళలు,పిల్లలకు వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందిస్తున్న తూర్పు గోదావరి జిల్లా పల్లకడియం గ్రామానికి చెందిన గాదం లక్ష్మి,తణుకు పట్టణంలో పారిశుధ్యం పనులలో ఉత్తమ సేవలందించిన దువ్వాపు గంగాధరరావు, బిక్కవోలు వెంకటేష్,తోలపు కమల,కొత్తపల్లి దుర్గలను దుశ్శాలువా, మెమెంటోలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్కరించారు. వారు చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# నర్సాపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేర కు శనివారం పట్టణంలో మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో"స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించు కార్యక్రమములో భాగముగా స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మెయిన్ రోడ్డు/ప్రకాశం రోడ్డు మీదుగా శివాలయం సెంటర్ లోని గాంధీ విగ్రహం వరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నిషేదించుట, ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించుట పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, ఆర్ ఐ అడబాల నానాజీ,డి ఈ ప్రవీణ్ చంద్ర. ఏఈ .నవ్య కిషోర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు వేంద్ర ప్రసాద్ పాత్రుడు, సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. మెప్మా,మున్సిపల్, సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్





**లింగపాలెం -మేజర్ న్యూస్:** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని 22 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది. లింగపాలెం గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీడీవో కె.వాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు . స్వచ్ఛ ప్రతిజ్ఞ,ర్యాలీ,ప్లాస్టిక్ నిషేధం నోటీసులను పాపు యజమానులకు జారీ చేశారు.హరిత రాయబారులను సన్మానించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి హేమలత, ఎంపీటీసీ బిస్వరూప,పంచాయతీ కార్యదర్శి ఎం సుగుణ రాజు, ఎమ్మార్వీ ప్రభుదాసు, సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వై ఎన్ కళాశాలకు మరో 10 ఏళ్లు అటానమస్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** వై.యన్. కళాశాల కు అటానమస్ స్టేటస్ ను మరో 10 సంవత్సరాలు పొడిగిస్తూ న్యూఢిల్లీ యుజిసి వారు ఉత్తర్వులు జారీచేసారు.

ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ '2007, 2013, 2020 సంవత్సరాలో మూడు పర్యాయాలు, 2020 సంవత్సరం నుంచి పి.జి. కోర్సెస్ కుడా అటానమస్ స్టేటస్ ను ప్రతి 5 సంవత్సరాలకు ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పుడు నాలుగో పర్యాయం నాక్ ఏ ప్లస్ పొందిన కళాశాల కాబట్టి ఎటువంటి భౌతిక పరిశీలన లేకుండానే 10 సంవత్సరాలు వరకు అటానమస్ స్టేటస్ ను పొడిగిస్తూ యుజిసి వారు ఉత్తర్వులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉన్నదని' అన్నారు. కళాశాల సెక్రటరీ %ఆ% కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్ మాట్లాడుతూ 'మన కళాశాలకు అటానమస్ స్టేటస్ వచ్చినప్పుడు నుంచి కూడా కోర్సులను, సిలబస్‌లను ప్రస్తుత పోటీప్రపంచానికి తగ్గట్టుగా మార్పులు చేసుకొంటున్నామని, పరీక్ష ఫలితాలను అనుకొన్న సమయానికి ఇవ్వగలుగు తున్నామని, తద్వారా అడ్మిషన్లు మెరుగు పరుచుకోవడం జరిగిందని అన్నారు. కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు మాట్లాడుతూ అటానమస్ స్టేటస్‌ను మరో 10 సంవత్సరాలు వరకు పొడిగిస్తూ యుజిసి వారు ఉత్తర్వులు ఇవ్వడం సంతోషించ దగ్గ విషయం అని, ఈ సందర్భంగా ఐ.క్యు.ఎ.సి. టీంని, ఇందుకు కృషి చేసిన వారిని అభినందించారు.

ఈ సమావేశానికి గవర్నింగ్ బాడీ సభ్యులు అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, పి. జి. కోర్స్ డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్, బెజవాడ వెంకట రత్నం, యం.బి.ఏ హెడ్ డా. ఆర్. పార్థసారథి, స్టాఫ్ రిప్రజెంటేటివ్ ఇన్ జి.బి. డా. సిహెచ్. శ్రీనివాస్, ఐ.క్యు.ఎ.సి. కో-కోఆర్డినేటర్స్ కే. వినయ్ ఫణీంద్ర, సిహెచ్. ఆర్.వి. ఆర్. ప్రసాద్, డిపార్టుమెంటు హెడ్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం





**– ఏలూరులో స్వర్ణఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర**

**– పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి ,మేయర్ నూర్జహాన్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమౌతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. శనివారం ఏలూరు ఆర్.ఆర్.పేట లోని ఎన్.టి.ఆర్. పార్కు వద్ద నిర్వహించిన స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి), మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు.. డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని, ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ ఏ .భానుప్రతాప్, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,జున్నూరు కనక నరసింహారావు, పాము శ్యామ్యూల్, ఈదుపల్లి పవన్, పలువులు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. పార్కులో మొక్క లు నాటారు. అనంతరం మున్సిపల్ రిజర్వాయర్ ప్రహరీగోడకు పెయిం టింగ్ వేశారు. అనంతరం జరిగిన సభలో ప్రతిజ్ఞ నిర్వహించి స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతినెలా మూడవ శనివారం స్వర్ణఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి  పిలుపు మేరకు చిత్తశుద్ధితో అందరూ పరిశుభ్రత పాటించాలని ఇది ఆరోగ్యానికి చాలాముఖ్యమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ముఖ్యంగా ఒకసారి వాడి పారవేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులవల్ల పర్యావరణం,పరిశుభ్రత దెబ్బతింటు ందన్నారు. వంద మైక్రోన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ బదులుగా క్లాత్, జూట్ వంటి పత్యామ్నాయ వంటి వస్తువులు ఉపయోగించాలన్నారు.ప్రజల ఆరోగ్యం కోసమే ఈ అవగాహన కల్పించడం జరుగుతుందని పెనాల్టీవేయడం కష్టమేమీ కాదని, మనలో మార్పురావాలని ఆమె స్పష్టం చేశారు. బయటికి వచ్చేటప్పుడు మనతో పాటు క్లాత్ చేతిసంచి ఉంచుకోవడం అలవాటుగా చేసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు సింగిల్ ప్లాస్టిక్ వాడకూడదనే విషయంపై అవగాహన పరచాలన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి) మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పర్యావరణ, పరిరక్షణకు అందరూ కృషిచేయాలన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మట్లాడుతూ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా రూపొందిద్దామని పిలుపునిచ్చిన పిలుపునిచ్చారు.

# మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలి : సబ్ కలెక్టర్



**నూజివీడు,మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో ముఖ్య అతిదిగా సబ్ కలెక్టర్ బచ్చు స్మరణరాజ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్లాస్టిక్ నివారణ, పారిశుధ్య పనులు శనివారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో, సబ్ డివిజనల్ స్టాఫ్ కలసి ప్రతిజ్ఞ అనంతరం మురికి కాలవలో పూడికలు తీయించి మురికి నీటి పారుదల సక్రమంగా పారిశుధ్య పనులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ స్మరణరాజ్ మాట్లాడుతూ సబ్ డివిజనల్ పరిధిలో అభివృద్ధిపై దృష్టి సారించారనీ,ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించడమే కాక, మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోనెల పనులు కూడా చెయ్యాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను,ఎంఆర్పిఎస్ నాయకులు ముళ్ళపూడి సుమన్,సబ్ డివిజనల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత పాటించాలి





**– నిరుపేదలు, వృద్ధులు,**

**మహిళల సమస్యలను పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ**

**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జంగారెడ్డిగూడెం సబ్డివిజన్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీకి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులు  కృషి చేయాలి.స్వచ్ఛ్ ఆంధ్ర  స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలి.పోలీస్ అధికారులు బేసిక్అండ్విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ చేపట్టాలి.రోడ్డు ప్రమాదాల నియంత్ర ణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలి.గంజాయి రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలి.చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. తరుచుగా రిపోర్ట్ అవుతున్న నేరాలను విశ్లేషించాలి. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి జిల్లా ఎస్పీ తగిన సూచనలు, సలహాలు ,ఆదేశాలు ఇచ్చారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీని మరింత ముమ్మరం చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా నిర్వహించి ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయాలి.రౌడీ షీటర్లు, చెడు నడత గలవ్యక్తుల వివరాలు సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి .ప్రజలకు సైబర్ నేరాలప్రమాదాలువివరించి,అవగాహన కల్పించాలి .సైబర్ నేరాలపై సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్ధాలను గురించి ప్రజలకు మహిళలకు,బాలికలకు స్కూలు కాలేజీల వద్ద పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కి తెలియజేసిన వారికి సహాయం అందిస్తారనే విషయాలపై అవగాహనను కల్పించాలి.పబ్లిక్గ్రీవెన్స్ నందుప్రజల ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి, సంబంధిత పోర్టల్లో నివేదికలు అప్లోడ్ చేయాలి. జి.ఎం.ఎస్.కే.ల ద్వారా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.మహిళలు, బాలికల సంరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ను మహిళలు బాలికల  ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి యు రవిచంద్ర,ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు,ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పిఠాపురం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు


**– పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త అప్పల నాయుడు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 14వ తేదీ పిఠాపురంలోని చిత్రాడ గ్రామంలో జరిగిన జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం (జయకేతనం) సభను కనీవిని ఎరగని రీతిలో విజయవంతం చేసిన ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన 7 నియోజకవర్గాలు ఉంగుటూరు, కైకలూరు, దెందులూరు, ఏలూరు, నూజివీడు,చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలకు చెందిన ఇంచార్జీ లకు, నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు,మెగా అభిమానులకు, జనసైనికులకు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఉన్న జనసేన శ్రేణులందరినీ ఏకం చేసి ఆవిర్భావ దినోత్సవ సభకు తీసుకు రావడంలో కీలకంగా వ్యవహరించి వారిని సురక్షితంగా గమ్యానికి (ఇంటికి) చేర్చేందుకు కృషిచేసిన మండల అధ్యక్షులకు, పట్టణ అధ్యక్షులకు, వివిధ కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పిఠాపురంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సభలో పవన్ కళ్యాణ్ ముఖ్యంగా దివంగత గద్దర్ని స్మరిస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్ఫూరిస్తూ తనతో మొదటి నుండి ప్రయాణిస్తున్న వారిని సన్మానిస్తూ..భాషల భిన్నత్వంతోనే ఏకత్వాన్ని సంభాషిస్తూ మాట్లాడారని వివరించారు.ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రెడ్డి అప్పల నాయుడు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## 16,17వ తేదీలలో ఎపిపిఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**– ఎఫ్ఆర్ఒ,ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీలో జూ.అసిస్టెంట్లు పరీక్షల నిర్వహణ**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎపిపిఎస్సీ పరీక్షలు నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో ఏపీపీఎస్సీ వారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలోని జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల కొరకు నిర్వహించె ఎగ్జామినేషన్స్ కు సంబంధించి సంబంధిత అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ 16 వ తేదీన ఫారెస్టు రేంజ్ అధికారి పరీక్షా, 17 వ తేదీన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్తో కలిపి) పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ పరీక్షలు వట్లూరు సర్. సిఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థా పిఫ్ట్ కాలేజీలో నిర్వహించబడతాయన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 1.00 గంట నుంచి 2 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్తో కలిపి) పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని వివరించారు.మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని డిఆర్ఓ తెలిపారు.

# ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ,మానవ హారం





**భీమడోలు,మేజర్ న్యూస్ :** పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం,పునర్ వినియోగ వస్తువుల ప్రోత్సాహం చేపడుతున్న గ్రామపంచాయతీ సేవలు అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. శనివారం గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన, గ్రామపంచాయతీ కార్యదర్శి. జయ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

దీనిలో భాగంగా పురవీధులలో గ్రామస్తులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసేందుకు ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను చేపట్టారు. వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు ప్రచారం, తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ప్లాస్టిక్ పై నిషేధాన్ని విధించి, గుడ్డ తయారీ సంచులను వినియోగాన్ని ప్రోత్సహించటం, దీనిపై వ్యాపారులు సానుకూలంగా స్పందించడం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన మండల పరిషత్ అభ్యర్ధి అధికారి. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామపంచాయతీ పాలక కార్యవర్గాన్ని, గ్రామపంచాయతీ కార్యదర్శిని ప్రత్యేకంగా అభినందించారు. భీమడోలు జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక భవనంలో ప్రజల అవసరం పది కుర్చీలు అందజేసిన పంచాయతీ పాలక మండలి సభ్యులు నానాది రాజారత్నంను సర్పంచి, మండల పరిషత్ అభ్యర్ధి అధికారి అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకమండలి సభ్యులతో పాటు, కూటమి నాయకులు గంజి సుబ్బారావు, ఎం శ్రీను, వి గోవింద్ , ఉండి పెద్దిరాజు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## తునికాకు బోనస్ బకాయిలు రూ.5 కోట్లు ఇవ్వాలి

**– వివిఎస్‌ఎస్‌ల కూలీల వేతనాలు,కటింగ్ బకాయిలు విడుదల చేయాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో వన సంరక్షణ సమితిలలో పనిచేస్తున్న కూలీలకు వేతనబకాయలు పెండింగ్లో ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ ఆరోపించారు. శనివారం నాడు అటవీ శాఖ జిల్లా అధికారి డిఎఫ్ఓ శుభంకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కమిటీ బృందం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులు పేదలు అడవిలోకి వెల్లి తునికాకు కోసి ఎండబెట్టి 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో పనిచేస్తున్నారని తెలిపారు. వారికి రాష్ట్రం విడిపోయినటి నుండి నేటికీ తునికాకు బోనస్ బకాయిలు సుమారు 5 కోట్ల రూపాయలు విడుదల చేయాలనిడిమాండ్ చేశారు. గిరిజనులు, పేదల పట్ల ప్రభుత్వం,అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఎర్రని ఎండలో పనిచేసిన కూలీలకు నేటికీ బోనస్ బకాయిలు ఇవ్వకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలు,పేదలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి కోసం ఏళ్ల తరబడి పేదలు,గిరిజనులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. అటవీ ప్రాంత పేదలకు అండగా నిలబడాల్సిన అధికారులు పేదలను గాలికి వదిలేసారని విమర్శించారు. అనంతరం డిఎఫ్ఓ శుభం మాట్లాడుతూ పేదల పక్షాన అటవీశాఖ అధికారులు నిక్కచ్చిగా పనిచేయాలని సూచిస్తామన్నారు. పేదలకు రావాల్సిన వేతనబకాయలు, పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ బకాయిలు వెంటనే విడుదల చేయటం కోసం రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

## కళలకు పుట్టినిల్లు పాలకొల్లు : డాక్టర్ నిమ్మల




పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక అడబాల థియేటర్ సమీపంలో గల కళా ప్రాంగణంలో పాలకొల్లు కళాపరిషత్ 16వ జాతీయస్థాయి నాటిక పోటీలను శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పాలకొల్లు నుండి నాటుకో రంగంలో అనుభవంతో సినిమా రంగానికి వెల్లి ఉన్నతమైన దర్శకులుగా నిర్మాతలుగా మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించారు, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య, చలం, రేలంగి నరసింహారావు, కోడి రామకృష్ణ, వంటి ఎందరో దర్శకులుగా నటులుగా స్థిరపడ్డారని అన్నారు, కళాకారులను దృష్టిలో పెట్టుకుని బొండాడ వెంకట్ రాజు గుప్తా ఎన్టీఆర్ కళాక్షేత్రం త్వరలో పూర్తిచేసి కళాకారులకు అందిస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్లు సత్యనారాయణ, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, సారిక రామచంద్రరావు, కె.వి కృష్ణ వర్మ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, జనసేన నాయకులు సిడగం సురేంద్ర, తుల రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత త్రాగునీటికే అధిక ప్రాధాన్యత

**– రూ.1.44 కోట్లతో మంచినీటి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ సురక్షిత తాగునీటిని అందించేందుకు అధిక ప్రాధాన్యతనుస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఎలమంచిలి మండలం మేడపాడు, నేరేడుమిల్లి గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకం పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో త్రాగునీరు త్రాగేందుకు, వంటకు పనికి వచ్చేది కాదని కేవలం కల్లాపు, మొక్కలకు మాత్రమే వినియోగించుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఆనాడు వైసిపి నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం పదవులు మాత్రమే అనుభవించారన్నారు. గత జగన్ పాలనలో జల మిషన్ పథకం పనులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోగా గడువు కూడా తీరిపోయింది అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మోడీ మోడీల సహకారంతో మళ్లీ నిధులు తెచ్చుకోగలుగు తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పాటు కూటమి నాయకులు మామిడిసెట్టి పెద్దిరాజు,బోనం నాని,కడలి గోపాల రావు, పెచెట్టి వెంకటేశ్వర రావు, వర బాబు, ముచెర్ల శ్రీను,బొప్పన హరి కిశోర్ ,ఉన్నమట్ల ప్రేమ కుమార్, వాసు రాజు, నాగ లక్ష్మి, పీతల శ్రీనివాస్, చల్లా నరేద్ర , ప్రకాష్,గంధం వెంకతెస్వర్ రావు, ఫణి,గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, ధర్మ , లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## జయకేతనం విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పిఠాపురం,చిత్రాడ గ్రామం వద్ద జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ జయకేతనం సభకు పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గల నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు, జన సైనికులకు, అభిమానులకు, సామాన్య ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ పార్టీ శ్రేణులందర్నీ ఏకం చేసి సభకు తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించి సభకు వచ్చిన వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చేందుకు కృషి చేసిన మండల అధ్యక్షులకు,పట్టణ అధ్యక్షు లకు,మండల కమిటీ సభ్యులకు, గ్రామ కమిటీ అధ్యక్షులకు,గ్రామ కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,కార్యదర్శి గడ్డ మణుగు రవి కుమార్,చింతలపూడి ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్యకి, గోపాలపురం ఇంచార్జ్ సువర్ణ రాజుకి, జిల్లా సంయుక్త కార్యదర్శులు మొద్దు తేజ, పాదం కృష్ణకు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా మన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ ఎదగడంలోనూ అందరి సహాయ సాహకారాలు అవసరమని అన్నారు. ప్రజలకు మంచిపనులు చేయడంలో తోడుండాలని కోరారు.

## వాగ్ధానాలన్నీ పక్కా ప్రణాళికలతో అమలు

**: ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇచ్చిన వాగ్ధానాలన్నీ పక్కా ప్రణాళికలతో అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యంచెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి - మొక్కలను పెంచాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ పాల్ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ రష్మీ, డాక్టర్ అశ్విని, డాక్టర్ శ్రీలత, డాక్టర్ అపర్ణ ఆరోగ్య కేంద్ర ఇతర అధికారులు, సిబ్బంది, కార్యక్రమ ప్రతిజ్ఞ చేశారు.పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మొక్కలను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ సునీత ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం కింద చేపడుతున్న పలు కార్యక్రమాలను తెలియజేశారు. మెడికల్ వేస్ట్‌ను పర్యావరణానికి ఇబ్బందులు లేని విధంగా సిద్ధం చేస్తున్న తీరును జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త దృష్టికి తెచ్చారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం











## నిర్ణీత గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తికి కృషి : ఎంపిడిఓ



**భీమడోలు,మేజర్ న్యూస్ :** కలెక్టర్ ఆదేశాల మేరకు భీమడోలు మండలంలో నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణ సంస్థ యూనిట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు తగు ప్రయత్నాలు చేస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణ సంస్థ భీమడోలు సహాయ ఇంజనీర్, ఉపాధి హామీ పథకం భీమడోలు ఎపిఓ. సహాయ సహకారాలను తీసుకుంటున్నట్టు వివరించారు. లబ్ధిదారులను చైతన్యపరిచేందుకు ఆవాస ప్రాంతాలవారీగా గ్రామసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గృహ నిర్మాణ సంస్థ సహాయ ఇంజనీర్ మాట్లాడారు. వాస్తవానికి భీమడోలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 27 లేఅవుట్ స్థలాలలో 2051 గృహాల నిర్మాణాలకు అనుమతులు లభించాయన్నారు. వివిధ కారణాలవల్ల నిర్మాణాలకు సిద్ధం చేసిన కొన్ని లేఔట్‌లో రద్దు పరిచారన్నారు. ఇక గృహ నిర్మాణ సంస్థ యూనిట్లుల మంజురైన వారిలో 1255 మంది గృహ నిర్మాణాలకు ఆసక్తి కనపరిచారున్నారు.. వీరిలో 935 మంది మాత్రమే గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, వీరిలో 19 మంది నిర్మాణాల ప్రారంభించి అతితక్కువ సమయంలోనే నిర్మాణాల కొనసాగించటం మానివేశారని తెలిపారు. మిగిలిన వారిలో 159 మంది బేస్మెంట్ స్థాయి, 128 మంది లింటల్ స్థాయి, 44 మంది రూఫ్ స్థాయి, 12 మంది నిర్మాణాలకు స్లాబులు వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరిలో కొందరు. మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టారని, 40 మంది ఇంకుడు గుంట్ల నిర్మాణాలు చేపట్టినట్టు తెలియజేశారు. దాదాపుగా 87 మంది లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేశారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి ,మే నెలాఖరులోగా 250 నిర్మాణాలు పూర్తి చేయటం లక్ష్యంగా నిర్ణయించుకున్నామని, వీటిలో పైన పేర్కొన్న 87 నిర్మాణాలు పూర్తయిన లెక్కల్లో ఉన్నాయని తెలిపారు. తాజాగా ప్రభుత్వం లబ్ధిదారులను మరింతగా ప్రోత్సహించేందుకు సామాజిక తరగతుల వారీగా అదనపు మొత్తాలు 50 వేలకు పైబడి ఇచ్చేందుకు సిద్ధమైంది అన్నారు. ఈ నేపథ్యంలో 163 మంది లక్ష్యం షరతులకు లోబడి నిర్మాణాలను ప్రారంభించవలసి ఉందన్నారు. దీనిలో భాగంగా 9 మంది ఓసీలు, 88 మంది బీసీలు, 65 మంది ఎస్సీలు, ఎస్టీలు ఒకరు నిర్మాణాలను పూర్తి చేయవలసి ఉందన్నారు.

## స్వచ్ఛ మైన స్వర్ణ జిల్లాగా ఏలూరు : డిపిఓ అనురాధ



**పెదవేగి,మేజర్ న్యూస్ :** జిల్లాను స్వచ్ఛ మైన స్వర్ణ జిల్లాగా తీర్చి దిద్దే భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ పిలుపునిచ్చారు. దుగ్గిరాల గ్రామం లో గ్రామ సర్పంచ్ గుంజా క్రీస్తు మణి,ఉప సర్పంచ్ చింతమనేని శివగోపాల్ నేతృత్వం లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ,డివిజనల్ పంచాయతీ అధికారి కెపీ చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీపిఓ అనురాధ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామాన్ని ప్రతి పల్లెను స్వచ్ఛగ్రామం గాను,స్వర్ణ పల్లెలు గాను తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమాన్ని నిర్వహిస్తుం దని అన్నారు,సమాజంలో చాప క్రింద నీరులా ప్లాస్టిక్ వస్తువులు ప్రమాదకరంగా వ్యాపిస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఈఓ అండ్ పిఆర్డీ షరీఫ్,కార్యదర్శి సాయికృష్ణ,సంచివాలయసిబ్బంది పాల్గొన్నారు, దుగ్గిరాల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉంచుతామని గ్రామస్తులు డీపీఓ సమక్షం తీర్మానం చేసుకున్నారు,

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించండి

### – సర్పంచ్ చిర్రి జగదాంబ, ఎంపిటిసి నాలి శ్రీనివాస్ పిలుపు




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లతో ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదంబ,ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు నిషేధం, వాడటం వల్ల వచ్చే అనర్థాలపై డిఎల్‌పిఓ రాజవల్ల, ఎంపీడీవో వెంకటలక్ష్మితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర వస్తువులను వాడుకోవాలని సూచించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన మానవ శరీరంలో అనేక రకాల వ్యాధులు దరిచేరుతున్నాయని అన్నారు.

తమకు తెలియకుండానే ప్రతి మనిషి అనారోగ్యానికి గురవుతున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా భూమి సారవంతవాన్ని కోల్పోతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని వదిలేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈఒపి ఆర్‌డి నిఖిల్ చరణ్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, కార్యదర్శి అశోక్, పిఅంకంపాలెం సర్పంచ్ బుద్ధ జగ్గారావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ హేమంత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని వంకావారిగూడెం గ్రామానికి చెందిన రిపోర్టర్ తెల్లం హేమంత్ భార్య వెంకటలక్ష్మి ఇటీవలే మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఎవరైనా ఆపదలో ఉన్నారు అని విషయం తెలిస్తే టక్కున స్పందించే ఎమ్మెల్యే బాలరాజు గతంలో వెంకటలక్ష్మి అనారోగ్యానికి గురైనప్పుడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలరాజు ఆర్థికంగా సహాయం చేశారు. ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది అనుకునే సమయంలో ఇంతటి దారుణం జరుగుతుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హేమంత్ వెంకటలక్ష్మికి రెండేళ్ల పాప ఉంది. అమ్మ అమ్మ అంటూ తిరుగుతున్న ఆ పాపను చూసి బాలరాజు చలించి పోయారు. రిపోర్టర్ గా తనకెంతో భవిష్యత్తు ఉందని కుటుంబ సభ్యులంతా ఇటువంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని తామంత నీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఏది అవసరమైన అన్నివేళలా అండగా ఉంటానని చెప్పారు. వీరితోపాటు జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గుడెల్లి లక్ష్మణ్ ఉన్నారు.